# నకిలీ నిర్మాణాలు

# మహా అక్రమం






## అనుమతులు రెండు... ఒకటే పెద్ద అపార్ట్‌మెంట్ నిర్మాణం

- రమణయ్యపేట పంచాయితీలో భారీ అవినీతి!
- అక్రమ నిర్మాణానికి సక్రమ రూపం... అడ్డుకోవలసినవారే అండగా నిలుస్తున్నారు?
- నిబంధనల నుంచి తప్పించుకోవడానికి మహా అక్రమం
- అనుమతులకు విరుద్ధంగా భారీ భవన అక్రమ నిర్మాణం
- గత గ్రామ పంచాయితీ కార్యదర్శి రమణ అవినీతికి ఇది పరాకాష్ట..!
- అతడు ఇచ్చిన రెండు నిర్మాణ అనుమతులు నిబంధనలకు వ్యతిరేకమే
- అపార్ట్‌మెంట్లుగా అనుమతులు ఇచ్చే అధికారం పంచాయితీ కార్యదర్శికి ఉందా! - మార్టిగేజ్ మర్మం
- అవినీతి చక్రం తిప్పిన ఎల్‌టిపి సూర్యకాంతం
- ఈ అవినీతిలో అందరికీ వాటాలు?
- జిల్లా కలెక్టర్ షాన్మోహన్ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్
- ఇంటి పన్ను, కరెంట్ నిలుపుదల చేస్తాం
- చర్యలు తీసుకుంటాం : డిపివో
- ఆ రెండు ప్లాన్‌లు రద్దు చేయాలని సంఘాల నాయకుల డిమాండ్

కాకినాడ రూరల్ ,రమణయ్యపేట గ్రామ పంచాయితీ అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతుందనడంలో అతిశయోక్తి లేదు. ఎటు చూసినా అక్రమ కట్టడాలు, అనుమతులు మించి నిర్మాణాలే దర్శనమిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు పంచాయితీ శాఖ,కుడా లలో విధులు నిర్వహిస్తున్న పై అధికారుల ఉదాశీనతే కారణంగా చర్చిస్తున్నారు. సామాన్యులు ఒక చిన్న ఇల్లు కట్టుకునే క్రమంలో తెలిసో తెలియకో చిన్న పొరపాట్లు చేస్తే వారికి చుక్కలు చూపించే పంచాయితీ కార్యదర్శులు తమకు నచ్చిన, తమను మెప్పించిన నిర్మాణదారుల కోసం ఎంతకైనా బరితెగిస్తున్నారు. రమణయ్యపేట పంచాయితీ పరిధిలో గల ఎఫ్‌సిఐ కాలనీ వసంతనగర్ ఎల్‌పి నెం. 132/89 ప్లాట్ నెం. 196, 197లలో ఇద్దరు వ్యక్తులు విడివిడిగా బి.ఎ. నెం.245, 246లుగా ఇంటి నిర్మాణ పొందారు.










అనుమతులు తుంగలో తొక్కి, నిబంధనలకు పూర్తి విరుద్ధంగా రెండు ప్లాన్లలో విడివిడిగా కట్టాల్సిన భవనాలను కలిపి ఒకే భవనంగా కొనసాగుతున్న ఓ భారీ భవన నిర్మాణాన్ని కాపాడేందుకు అధికారులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు నిదర్శనం... భారీగా కాసులు మింగి అనుమతులు అడ్డదిడ్డాలుగా ఇవ్వడం... వాటికి పూర్తి వ్యతిరేకంగా రెండు అనుమతులకు విడివిడిగా నిర్మాణాలు చేపట్టకుండా ఒకే భవనం నిర్మాణంపై సహకరిస్తున్న పంచాయితీ కార్యదర్శి అవినీతిపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

- మిగతా 2 లో..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

## వైభోగంగా వాడపల్లి వెంకన్న కళ్యాణ మహోత్సవాలు

### - వైభవోపేతంగా శ్రీవారి తెప్పోత్సవం







**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : వైభోగం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఐదవ రోజు శ్రీవారి తెప్పోత్సవ వేడుకలు వైభవపేతంగా జరిగింది పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో మేలుకొలుపు, గౌతమీ నదీ తీరాన నుంచి తీర్థపు బిందె తీసుకొని వచ్చుట, నిత్యార్చన నిత్య హెూమములు, దిగ్ దేవతా బలిహారణ, ద్రవిడ వేదపారాయణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం ప్రధాన హెూమములు, దిగ్ దేవతా బలిహారణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, రాత్రి గౌతమీ నదీ తీరాన స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమం మొదలగు కార్యక్రమములు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. రాత్రి గౌతమీ గోదావరిలో హంస వాహనంపై స్వామివారు విహరించి భక్తులకు అభయ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నది పరిసరాల్లో భక్తుల గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించింది.ఈసందర్భంగా ఏర్పాటుచేసిన బాణాసంచ కాల్పులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు కరటూరినరసింహారావు,సూపర్నెంట్ రాంబాబు,ఎస్ఐ ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవంలో భాగంగా శనివారం పూర్ణాహుతి, చక్ర స్నానం కార్యక్రమాలు ఉంటాయని, అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వాటికి తగ్గ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిరావ్ పూలే

### - కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్

### - పూలే స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలి : ఎంపి సానా



**కాకినాడ,మేజర్‌న్యూస్** : భారతదేశంలో ఉన్న మహా నాయకులందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతీరావ్ ఫూలే అనికాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలిఅన్నారు. మహాత్మా జ్యోతిరావ్ ఫూలే 199వజయంతిని పురస్కరించుకుని శుక్రవారంస్థానిక జీజీహెచ్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, ఎంపీ సానా సతీష్,ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), వివిధ సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. సుమారుగా రెండు వందల సంవత్సరాల తర్వాతకూడా ఒకవ్యక్తిని గుర్తు చేసుకుంటూ జయంతి వేడుకలు జరుపుకుంటున్నామంటే ఆయన ఎంత గొప్ప వ్యక్తో మనం తెలుసుకోవచ్చునన్నారు. జ్యోతిరావు పూలేస్ఫూర్తిని తీసుకొని యువతముందుకు నడవాలని ఆయన సూచించారు. వెనుకబడిన వర్గాల విద్య కోసం, మానవ హక్కుల కోసం మహాత్మా జ్యోతి పూలే ఎంతో పోరాడారని ఆయన తెలిపారు.అత్యంత వెనుకబడిన కులాల వారిని అభివృద్ధి

- తరువాయి 2లో..

# నకిలీ నిర్మాణాలు... మహా అక్రమం

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**
కాకినాడ జిల్లా కేంద్రం ఆనుకొని కాకినాడ రూరల్ రమణయ్యపేట గ్రామ పంచాయితీలోని గత రిట్కెర్డ్ పంచాయితీ కార్యదర్శి రమణ అక్రమాలు ఒక్కొక్కటిగా వేసి వెలుగులోకి వస్తున్నాయి. ఎఫ్‌సిఐ కాలనీ, వసంత్‌నగర్ ఎల్.పి.నెం.132/89 లేఅవుట్‌లో 196, 197 రెండు ప్లాట్లలో విడివిడిగా ఒక్కో ప్లాట్‌కి 266 చ?గజాలలో స్టిల్ట్ ఫ్లస్ మూడు పై అంతస్థులతో నిర్మాణాలకు అనుమతులు పొందారు. బి.ఎ.నెం. 245/2023గా ఒకటి, బి.ఎ.నెం. 246/2023గా రెండవ ప్లాన్ అపార్ట్మెంట్ గా నువ్వు దొంగలోపు తొక్కి ఇచ్చారు. ఈ అనుమతులు అక్రమాలే . వాస్తవానికి పంచాయితీ కార్యదర్శి 350 చ?గజాలు లోపులో ఉన్న స్థలాలకు రెసిడెన్షియల్‌లో మాత్రమే అనుమతులు ఇవ్వాలి. కానీ ఇక్కడ ప్లాన్ నెం.196లో 266 చ?గజాలలో బి.ఎ.నెం.245లోగా స్టిల్ట్ ఫ్లస్ మూడుపై అంతస్థుల అనుమతులలోఅపార్ట్‌మెంట్‌గా అనుమతులను రిట్కెర్డ్ పంచాయితీ కార్యదర్శి దవులూరి వెంకటరమణ ఇచ్చేశారు. అలాఇవ్వడానికి అతనికి అర్హత లేదట. మూడు అంతస్థులలో ఒక్కొక్క అంతస్థుకి ఒక వంటగది మాత్రమే ఉండేలా అనుమతులు ఇవ్వాలి. కానీ అవినీతి సొమ్ములులక్షల్లో దిగమింగి ఒక్కోఅంతస్థులో రెండు వంటగదులు ఉండేలా అక్రమంగా అపార్ట్‌మెంట్ అనుమతులు మంజూరు చేయడం నిబంధనలకు వ్యతిరేకమే. దీనిపై చర్యలు తీసుకోవాలని, ఆ ప్లాన్‌లను వెంటనే రద్దు చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ప్లాన్‌లు పొందడమే అక్రమం అనుకుంటే రెండు ప్లానుల ప్రకారం రెండు భవనాలు విడి విడిగా సెట్‌బ్యాక్ వదిలి నిర్మించాల్సిన చోట అక్రమంగా 196, 197 ప్లాట్‌లలో అనగా 533 చ?గజాల పెద్ద స్థలంలో ఒకే పెద్ద అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నారు. తీసుకున్న అనుమతులు ఒకలా నిర్మాణాలు మరోలా ఉన్నాయి. అనుమతుల ప్రకారం రెండు నిర్మాణాలు విడివిడిగా కట్టాల్సి వుండగా ఎపిడిపిఎంఎస్ యాక్ట్, జీవోఎంఎస్ నెం.168కు విరుద్ధంగా, నిబంధనలు పూర్తిగా పక్కనపెట్టి రెండు భవనాలు కలిపి భారీ భవన నిర్మాణాన్ని చక చక నిర్మించేస్తున్నారు. అంతేకాకుండా అనుమతి లేకుండా స్టిల్ట్ పార్కింగ్ లో కొంతమేర నిర్మాణాలు చేపట్టారు. దానికి తోడు మూడు వైపులా, ముందువైపు తగినంత సెట్‌బ్యాక్స్ వదలకుండా ఏకంగా అక్రమంగా నిర్మిస్తున్నారు. ఇంత అక్రమం జరుగుతున్నా పరిశీలించని కాకినాడ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ అధికారుల తీరుపై అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

**ఎందుకు ఈ అక్రమ బరితెగింపు?**

ఎల్.నెం.132/89లో ప్లాట్‌నెంబర్లు 196,197 రెండు కలిపి సుమారుగా 533 చ?గజాలు ఉంటాయి. ప్లాన్ ప్రకారం అక్కడి రోడ్డు వెడల్పు 50 అడుగులు వుంది. ఈ 533 చ?గజాలలో అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుమతులకు వెళితే రోడ్డువైపు 16 అడుగులు సెట్‌బ్యాక్స్‌గా వదలాలి. మిగిలిన మూడు వైపులా 6 అడుగులు వదలాల్సి వుంతుంది. అదేవిధంగా తీసుకున్న ప్లాన్ ప్రకారమే నిర్మాణం చేస్తామని హామీ ఇస్తూ నిర్మాణంలోని 10 నుంచి 15 శాతం భాగాన్ని కుడాకి తనఖా (రిజిస్టర్ మార్టిగేజ్) పెట్టాల్సి వుంటుంది. ఒకవేళ నిర్మాణదారుడు నిబంధనలు తుంగలో తొక్కితే సదరు నిర్మాణానికి తనఖా విడుదల కాదు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఆగిపోయి భవిష్యత్‌లో ఆ నిర్మాణం స్థలం క్రయవిక్రయాలకు నోచుకోదు. వీటన్నిటినుంచి తప్పించుకోవడానికి సెట్ బ్యాక్స్ విడిచి పెట్టకుండా కట్టడానికి రిట్కెర్డ్ పంచాయితీ కార్యదర్శి రమణకి లక్షల్లో లంచాలు ఇచ్చి నిబంధనలకు వ్యతిరేకంగా బి.ఎ.నెం.245 ఇంద్ర , బి.ఎ.నెం.246 ప్రశాంత్ పేర్లతో ప్లాన్లను పొందారు. ముందుభాగంలో అడుగు స్థలం సెట్‌బ్యాక్‌గా వదలకుండా మొత్తం 533 చ?గజాలలో ఒకే పెద్ద అపార్ట్‌మెంట్ భవనాన్ని నిర్మిస్తున్నారు. ఇది మహా అక్రమం... నిబంధనలు వ్యతిరేకంగా నిర్మిస్తున్న ఈ రెండు ప్లాన్లను రద్దు చెయ్యాలని ప్రజాసంఘాల డిమాండ్ చేస్తున్నాయి.

**ప్రభుత్వ ఖజానా ఆదాయానికి గండి...**

ఎల్.పి.నెం.132/89లో ప్లాట్ నెం.196, 197లలో గ్రామపంచాయతీలో తీసుకున్న రెండుప్లాన్లకు చాలా తక్కువ ఫీజులు చెల్లించినట్లు తెలుస్తుంది. అదే రెండు ఫ్లాట్లు కలిపి 533 చ?గజాల స్థలంలో కుడా నుంచి అపార్ట్‌మెంట్ అనుమతులు పొందటానికి ప్రభుత్వానికి లక్షల్లో ఫీజులు చెల్లించాలి. దొడ్డిదారిలో పంచాయతీ అనుమతులు పొందడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి గన్నం పెట్టి గండి కొట్టారు. అవినీతి అక్రమాలతో పొందిన రెండు ప్లాన్లను వెంటనే రద్దు చెయ్యాలని ప్రజాసంఘాలు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ ఐ.ఎ.ఎస్,కుడా విసి భావన ఐ.ఎ.ఎస్ లను వేడుకోంటున్నారు.

**కరెంటు నిలుపుదల చెయ్యాలి...**

ఈ నకిలీ అక్రమ అపార్ట్మెంట్ కట్టడంపై చట్టపర చర్యల్లో భాగంగా బి ఏ నెంబర్ 245,246 ల రెండు ప్లాన్లు రద్దు చెయ్యాలని, అక్రమ భవంతుకి కరెంటు సేవలు నిలుపుదలకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు, ఆ భవంతికి ఇంటి పన్నులు వేయకూడదని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇటువంటి అక్రమాలు భవిష్యత్తులో మరెవరు చేయకుండా కుడా ప్లానింగ్ అధికారులు గట్టి చర్యలు చేపట్టకపోతే...ప్రతిఒక్కరు ఇలానే పెద్ద అపార్ట్‌మెంట్ స్థలాలను మూడు భాగాలుగా విడగొట్టి మూడు ప్లాన్లు తీసుకుని ఒకే భవంతి కట్టే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. కాబట్టి జీవోల ప్రకారం అక్రమ భవంతిపై కఠిన చర్యలు కుడా విసి భావన ఐ.ఎ.ఎస్. తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వెనుకబడిన, అణగారిన వర్గాల, సమాజ శ్రేయస్సు ఆకాంక్షించిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావ్ పూలే

**– కలెక్టర్ పి ప్రశాంతి,**
**ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సమాజంలో చైతన్యం తీసుకుని రావడం ద్వారా స్ఫూర్తి నింపిన మహాత్మా జ్యోతిరావ్ పూలే నాడు వేసిన ప్రతి అడుగు నేడు బడుగు బలహీన వర్గాలు వారు ఉన్నతమైన స్థానంలో నిలవడానికి కారణం అనడంలో ఎటువంటి సందేహం లేదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. నేడు, మనం ఇక్కడ ఈ స్థాయిలో ఉన్నామంటే అందుకు కారణం ఆనాడు ఆయన వేసిన పునాది అని నిస్సందేహంగా చెప్పవచ్చు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక గోదావరి గట్టు సమీపంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం వేడుకగా 199వ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభివృద్ధి ఫలాలు అందని వర్గాల కోసం పోరాటం చేసిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావ్ పూలే అన్నారు. అణగారిన వర్గాల కోసం పోరాడడం మాత్రమే కాదు, ఒక వెనుకబడిన వర్గాలు, తరగతులు వారు అభివృద్ధి ఆనాడు సరైన అవకాశాలు లేక పోయిన, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తే కుటుంబం, తద్వారా ఆ సమాజం అభివృద్ధి చెందుతుంది అని నమ్మి ఆచరణ చేసి చూపించిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావ్ పూలే అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. సామాజిక వేత్త గా, రాజకీయ వేత్తగా ఏదో ఒక పదవికోసం కాకుండా సమాజ శ్రేయస్సు ఆకాంక్షించే వ్యక్తుల్లో మొదటి వరసలో ఉండే వ్యక్తుల్లో జ్యోతిరావు పూలే ఒకరు అని నిస్సందేహంగా చెప్పవచ్చు అన్నారు. ఇప్పటి కూడా అక్కడక్కడ అలాంటి వివక్ష ధోరణి కనిపిస్తోందని, వాటిని అధిగమించేందుకు పునరంకితం అవుదామని, అప్పుడే ఇటువంటి వేడుకలు నిర్వహించడం ద్వారా వారికి నిజమైన నివాళి అన్నారు. ఇప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు అందుకొని అర్హులకి సహకారం అందించాలని ప్రశాంతి కోరారు. శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ, భారత దేశా స్వాతంత్య పోరాటానికి ముందు నుంచే ప్రధమ సామాజిక తత్వ వేత్తగా కుల వివక్ష కు వ్యతిరేకంగా, అణచి వేయబడుతున్న వర్గాల వారికి ఆత్మస్థైర్యం కల్పించడం కోసం పోరాటం చేసిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావ్ పూలే అన్నారు. సత్య ధర్మ శోధక మండలిని స్థాపించడం ద్వారా సత్యాన్ని నమ్ముకుని ధర్మబద్ధంగా ఎన్నో అటువంటి కార్యక్రమాలలో మమ్మల్ని భాగస్వామ్యం చేయడం పట్ల ప్రభుత్వానికి, నిర్వాహకులకు ఎమ్మెల్సీ సోము వీర్రాజు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. సభాధ్యక్షులు, రాజమండ్రి అర్బన్ శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే, డా బిఆర్ అంబేద్కర్ ల అభ్యుదయ భావాల నుంచి స్ఫూర్తి పొందడం కోసం వారిని స్మరించు కోసం ఇరువురి చిత్రపటాలు ఇక్కడ ఏర్పాటు చేసి స్మరించుకోవడం జరిగిందన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతులు తొలగించడానికి, నేడు సమాజంలో, వేదికలపై తగిన గౌరవ మర్యాదలు వస్తున్నాయంటే అందుకు బీజం వేసిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావ్ పూలే అన్నారు. విద్య, కుల, లింగ వివక్ష వంటి అనేక అసమానతలు ఉండేవని , వాటిని తొలగించే క్రమంలో ఆయన సతీమణి సావిత్రబాయి పూలేకు చదువు చెప్పించి, ఉపాధ్యా యురాలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. చెయ్యాలని సంకల్పం ఉన్నా కొద్దిమందే చెయ్యగలుగుతారని, అటువంటి వారినే మహాతా గా పిలుచు కుంటామని పేర్కొన్నారు. అటువంటి వ్యక్తుల జన్మదినాలు, వర్ధంతులు అధికారికంగా ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయంటే వారి స్ఫూర్తి భవిష్యత్తు తరాలకు ఆదర్శం కావాలని అనే సంకల్పం ఒక్కటే కారణం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఎస్ ఈ, ఏపీ ఈపీడీసీఎల్, కే తిలక్ కుమార్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి బి.శశాంక, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కూడిపూడి సత్తిబాబు, స్థానిక నాయకులు నయనాల కృష్ణారావు, ఆదిరెడ్డి అప్పారావు, ఆర్యపురం బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, మున్సిపల్ ఈఈ, మాధవి, అసి స్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారులు ముత్యాల సుబ్బారావు, పి రామకృష్ణ, ఎస్సీ ఎస్టీ బిసి అసోసియేషన్ ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిరావ్ పూలే

మొదటిపేజి తరువాయి

పరిచేందుకు పూలే ఎంతగానో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. పార్లమెంట్ సభ్యులు సానా సతీష్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న మహా నాయకులందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి మహత్మా జ్యోతీరావ్ పూలే అనిఆయన తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తూ ఈరోజు 513మంది లబ్ధిదారులకు వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ( కొండబాబు) మాట్లాడుతూ మహిళలకు విద్య ఎంతో అవసరమని అందరూ మాట్లాడుకుంటున్నా సమయంలో తన భార్యకు ముందుగా విద్యనందించి ఆమె ద్వారా మహిళల విద్య వ్యాప్తికి ఎన్నో సంస్థలు ఆయన స్థాపించారన్నారు. రెండు వందల సంవత్సరాల క్రితమే బడుగు బలహీనల వర్గాల అభ్యున్నతికి సామాజిక న్యాయం అనే కొత్త ఆలోచన విధానాన్ని తీసుకువచ్చారన్నారు. ఏ జాతి వల్ల భేదాలు రాకూడదని ఆయన సంకల్పించారన్నారు. ఈనాటికి ఆయన స్ఫూర్తిని తీసుకొని ముందుకు నడవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అందరూ కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఎంతగానో కృషి చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని ఆయన అన్నారు. సమాజంలో అసమానతలు తొలగడానికి పూలే ఎంతో శ్రమించారని ఆ దిశగా ప్రభుత్వం అసమానతలు తొలగించేందుకు, సమాజంలో అందరూ సమానంగా జీవించే విధంగా కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా 513 మంది లబ్ధిదారులకు వివిధ వ్యాపారాలు చేసుకునేందుకు 11 కోట్ల 86 లక్షల 44 వేల రూపాయల రుణాలను చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమాధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ అద్దంకి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంఘం డైరెక్టర్, బీసీ సంక్షేమ సంఘాల నేతలు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగయువత మెగా జాన్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి



**– జిల్లా కలెక్టర్ షాన్మోహన్**

**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** శుక్రవారం పెద్దాపురం పట్టణంలోని మహారాణి కళాశాల నందు వికాస ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి మాట్లాడుతూ ప్రతీ నియోజకవర్గంలో ఒక మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ రోజు సుమారు 35 ఎంఎన్‌సి కంపెనీల నుండి 1121 ఉద్యోగవకాశాలకు గాను మెగా జాబ్‌మేళా నిర్వహించడం జరిగిందని, ఆయన తెలిపారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ గత 9 నెలల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 10వేల ఉద్యోగాలు ఇవ్వడం చాలా మంచి పరిణామమని అన్నారు. ఇప్పటికే యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ పథకం ప్రారంభించడం జరిగిందని అన్నారు. పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ వికాస ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో అర్హులందరూ ఉద్యోగాలు సంపాదించుకోవాలని తెలిపారు. ఉద్యోగం రానివారు నిరాశ చెందవద్దని, అర్హత ఉన్న నిరుద్యోగులందరకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు. పెద్దాపురం నియోజకవర్గంలో వివిధ కంపెనీలలో 20వేలమంది ఉద్యోగాలు చేస్తున్నారని, ఇవే కాకుండా 4, 5 కంపెనీలతో ఉద్యోగాల కల్పనకు మాట్లాడి ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తద్వారా ఉద్యోగావసరం ఉన్నవారు ఇబ్బందులు పడతారని ఆయన సూచించారు. దీనికి ముందుగా ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు, ఎమ్మెల్యే పేరాబత్తుల రాజశేఖర్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, ఆర్డీఓ కె.శ్రీరమణ, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, ఈ మెగా జాబ్ మేళా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, వివిధ కంపెనీల హెచ్.ఆర్‌లు, అధిక సంఖ్యలో హెచ్.ఆర్.లు పాల్గొన్నారు.

# టూరిజం పేరుతో కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం విరమించుకోవాలి

**- ఆదివాసి జేఏసీ డిమాండ్**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** టూరిజం అభివృద్ధి పేరుతో గిరిజన ప్రాంతాలను కార్పొరేట్లకు అప్పజెప్పే ప్రయత్నం ప్రభుత్వం ప్రజాప్రతినిధులు,అధికారులు తక్షణమే విరమించుకోవాలని ఆదివాసి జేఏసీ జిల్లా నాయకులు వంతు బాలకృష్ణ పెసా కమిటీల మండల అధ్యక్షులు తాము సూరిబాబు పలువురు జేఏసీ నేతలు శుక్రవారం డిమాండ్ చేశారు. మండలంలోని నెల్లిమెట్ల గ్రామంలో జేఏసీ నాయకులు వంతు బాలకృష్ణ అధ్యక్షతన ఆదివాసి జేఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నేతలు వంతు బాలకృష్ణ,తాము సూరిబాబులు మాట్లాడుతూ ఈనెల9న రంపచోడవంలో ఐటిడిఎ వర్క్‌షాపు నిర్వహించిందని, టిడిపి ఎమ్మెల్యే,వైసిపి ఎమ్మెల్సీ, అలాగే అధికార పార్టీ నాయకులతో మాట్లాడించి ఒక నోట్ తయారు చేసి విడుదల చేసినట్లు చెప్పారు. అభివద్ధి,టూరిజం మాటున ఏజన్సీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను దోచుకోవడమే దీని వెనుకనున్న మర్మమన్నారు.ఈ ప్రక్రియ గత రెండు మూడు నెలల నుంచి కొనసాగుతుందన్నారు. గతంలో శాసన సభ స్పీకర్ అయన్నపాత్రుడు 1/70 చట్టానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం,గత శాసన సభ సమావేశాల్లో టిడిపి ఎమ్మెల్యేతో గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులకు ఇళ్ల స్థలాలు కేటాయించాని కోరుతూ ప్రకటన చేయించడం,తాజాగా గిరిజన ప్రాంతాల్లో పర్యటించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ టూరిజం ప్రోత్సహించాలని చేసిన వాఖ్యలు ఇందులో భాగమేనన్నారు. గత ఎన్నికల్లో గిరిజన చట్టాలను,హక్కులకు, జీవోలకు ఎటువంటి హాని తలపెట్టకుండా వాటిని గౌరవిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు ఏజెన్సీ ప్రాంతాల్లో గనులు అటవీ భూములు ఉత్పత్తులు సుగంధ ద్రవ్యాలు వంటి సహజ వనరు టూరిజం పేరుతో ప్రైవేట్ సంస్థలకు ద్వారా దత్తం చేయడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న ఆదివాసి గిరిజన సంఘం ప్రతినిధులు అంతా టూరిజం అభివృద్ధి పేరుతో 1/70చట్టాన్ని ఉల్లంఘన పై తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిందన్నారు. ఏజెన్సీలోని అపారమైన సహజ వనరులు ప్రైవేట్ పెట్టుబడిదారులకు సంస్థలకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు.చదువుకునే గిరిజన యువతకు టూరిజం అభివృద్ధి చెందితే హెూటల్స్ లో,బార్లు లో ఉద్యోగాలు గిరిజనులకు వస్తాయని చెప్పడం అర్ధరహితం అన్నారు.అభివృద్ధి అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఆదివాసీలకు కల్పించిన రాజ్యాంగ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.గిరిజన సలహా మండలి ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని,పెసా చట్ట ప్రకారం గ్రామసభలు నిర్వహించి గిరిజనుల అభిప్రాయలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గిరిజన ప్రాంతంలోకి కార్పొరేట్ సంస్థలను అనుమతించి భూగర్భ సంపద కొల్లగొట్టుకు పోయే విధానాలను గిరిజన ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నేతలు ఈక నాగరాజు, నైని సత్తిబాబు, బొరగా ప్రసన్నకుమార్, పూసం పండరీనాథ్, ఈకా పవన్ కుమార్, జర్తా నూకరాజు, ఈక శివ, ఈక రాజారావు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథం ఉచిత వాటర్ కూలర్ ఏర్పాటు



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ధవళేశ్వరం వివేకానంద ఐటిఐ చైర్మన్ బందుల. హనుమంతరావు మానవతా దృక్పథంతో చేపట్టిన మంచి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల ఎదురుగా, ముత్యమాల కన్వెన్షన్ హాల్ సమీపంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఉచిత వాటర్ కూలర్‌ను ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ సి.ఐ టి.గణేష్ లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.ఐ గణేష్ మాట్లాడుతూ, ఎండలు ముదురుతున్న తరుణంలో ప్రజల కోసం చల్లటి నీటిని అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. బందుల హనుమంతరావు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఇది అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వివేకానంద ఐటిఐ చైర్మన్ బందుల. హనుమంతరావు మాట్లాడుతూ, విద్యార్థులతో పాటు ప్రజలకు కూడా ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో ఈ వాటర్ కూలర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపాల్ సుబ్బరాజు, ఐటిఐ కళాశాల విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పన్ను బకాయి చెల్లింపు గడుపు ఏప్రియల్ 30 వరకు పొడిగింపు

**- ప్రభుత్వం ప్రకటించిన 50% వడ్డీ రాయితీని బకాయిదారులు వినియోగించుకోవాలి**

**- 2025-26 సంవత్సర పన్ను పూర్తిగా చెల్లించి 5% రిబేట్ పొందాలి - కేతన్ గార్గ్**



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థకు సంబంధించి ఇంటిపన్ను, ఖాళీస్థలము పన్నుల బకాయి ఉన్న పన్నులు చెల్లింపు కోసం పన్ను బకాయిదారులు ఏప్రియల్ 30వ తేదీ లోగా ఈ అవకాశాన్ని వినియోగించుకొని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 50% వడ్డీ రాయితీని పొందాలని కమిషనరు కేతన్ గార్గ్ శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి మరియు ఖాళీస్థలముల బకాయిలపై ఉన్న వడ్డీని 50%తగ్గిస్తూ ది.10-04-2025తేదీన జి.ఓ.ఎం.ఎస్. నెం.66, ఎం.ఎ&యు.డి. డిపార్టుమెంటు జారీ చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ది.25-03-2025 వ తేదీన జి.ఓ.ఎం.ఎస్. నెం.46, ఎం.ఎ&యు.డి. (సి2) డిపార్టుమెంటు ద్వారా వడ్డీలో 50% రాయితీ యిస్తూ ఉత్తర్వులు జారీ చెయ్యడం జరిగిందని తెలిపారు. ఉత్తర్వులు జారీ చేసేనాటికి ఆరు(6)రోజులు మాత్రమే మిగిలి యుండగా,ది.30-03-2025 మరియు ది.31-03-2025 రెండు రోజులుఉగాది,రంజాన్ పండుగలు వచ్చియున్నందున ఎక్కువ మంది ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోలేక పోయినారన్న విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. అటువంటి పన్ను బకాయి దారుల ప్రభుత్వం మేలు చేయాలనే ఉద్దేశ్యంతో 50% వడ్డీ రాయితీ సౌకర్యాన్ని ఏప్రియల్ 30 వ తేదీ వరకు పొడిగించారని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరము వరకు గల బకాయిలపై ఉన్న వడ్డీపై 50% రాయితీ వర్తిస్తుందని, ఈ అవకాశాన్ని బకాయి దారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని , ఏక మొత్తంలో సదరు బకాయిలు చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీ వినియోగించుకోవాలన్నారు. మార్చి, 2025లో జారీ చేసిన ఆదేశాల మేరకు మార్చి 31 వ తేదీ నాటికి నగరపాలక సంస్థ పరిధిలో 6 రోజులలో 1069 మంది ఇంటిపన్ను బకాయి దారులు రూ.1,15,84,619/-లు, 93 మంది ఖాళీస్థల యజమానులు రూ.67, 76, 823/- చెల్లించారన్నారని తెలియ చేశారు. ప్రస్తుత 62025-26 ఆర్థిక సంవత్సరము యొక్క మొత్తము పన్ను ఒకేసారి చెల్లించిన యెడల యిచ్చే 5% రిబేట్ ఏప్రియల్ 30వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.

ప్రస్తుత సంవత్సరము మాత్రమే పన్ను చెల్లించవలసినవారు ముందస్తుగా పన్ను చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ డబ్బులు ఆదా చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో అధిక శాతం పన్నులు వసూలు చేసిన కార్పొరేషన్ లలో రాజమహేంద్రవరంనగరపాలకసంస్థ రెండవ స్థానం సాధించినందులకు గృహ,స్థలయజమానులకు, ఆర్ఎమ్‌సి అధికారులను, సిబ్బందిని సచివాలయపరిపాలనాకార్యదర్శులు,మౌలిక సదుపాయాల కార్యదర్శులు, యితర కార్యదర్శులను అభినందించారు. అందరి సమిష్టి కృషి తో ఈమేర బకాయిలు వసూలు చెయ్యడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో మిగిలిన బకాయిలు వసూలు చెయ్యాల్సి ఉంటుందన్నారు.

# విద్యుత్ కార్యాలయం వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో గల స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎపిఇపిడిసిఎల్ ఏఇఇ పెంకే సుబ్బారావు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఉద్యోగుల డివిజనల్ సెక్రటరీ ఆర్.సతీష్‌బాబు, ఉపాధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ ఎ.గోపాలరావు, లైన్‌మెన్‌లు బి.సుధాకర్ మరియు సిబ్బంది వి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం ఆర్డీఓ కె.శ్రీరమణి అధ్యక్షతన నియోజకవర్గ పరిధిలో గల బి.ఎల్.ఓ.లకు ఓటర్ క్లైములపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ క్లైముల అభ్యంతరాలు, పెండింగ్, బిఎల్‌ఓల రిజిష్టర్ మెయింట్‌నెన్స్, ఫిజికల్ క్లైముల అప్రూవల్, పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్, పోలింగ్ స్టేషన్‌ల ఎస్టాబ్లిష్‌మెంట్, వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, నియోజకవర్గంలోని బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## ఘనంగా 7వ పోషణ పక్వాడ పౌష్టికాహార పక్షోత్సవం

**- కూటూరు సెక్టార్ సూపర్వైజర్ వనజాక్షి**





**కూనవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్లోని కూనవరం ప్రాజెక్ట్ కూటూరు సెక్టర్‌లోని ఆర్కూర్ గ్రామంలో శుక్రవారం సూపర్వైజర్ వనజాక్షి కార్యకర్తలతో మాట్లాడుతూ పోషక పక్వాడ కార్యక్రమం ఏప్రిల్ 8 నుంచి ఏప్రిల్ 22 వరకు జరుగుకుంటామని ఇందులో మొదట నాలుగు థీమ్స్ మొదటి 1000 రోజులు గర్భిణీ దశ నుండి రెండు సంవత్సరాలు వరకు సంరక్షణపై శ్రద్ధ వహించుట లబ్ధిదారుల స్వయంగా తమంతట తామే పోషక ట్రాకర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం సిఎం, ఏయమ్ పోషకాహార లోపం నివారించడం జరుగుతుందన్నారు. పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలందరికీ దీనిపై అవగాహన కల్పించాలని అన్నారు. తల్లి గర్భధారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. గర్భవతులు తగినంత విశ్రాంతి తీసుకోవాలని, నెలకు నాలుగుసార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఐరన్, మాత్రలు వాడాలని అన్నారు.

6 నెలల వరకు పిల్లలకు తల్లిపాలే పట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వనజాక్షి, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

# అరబిందో ఫార్మా లిమిటెడ్ కంపెనీ పూల్ క్యాంపస్ డ్రైవ్







**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం ఐఐఐపి&టి డైరెక్టరేట్ మరియు స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ & టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో అలూమ్ని ఆడిటోరియం నందు బీ.ఫార్మశీ, ఎం.ఫార్మశీ, బీఎస్సీ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఐటిఐ, డిప్లమో పూర్తి చేసిన మరియు ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు హైదరాబాద్‌లోని అరబిందో ఫార్మా లిమిటెడ్ కంపెనీ వారు పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు.ముందుగా అరబిందో ఫార్మా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్‌ని, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాధ్‌ను రిజిస్ట్రార్ ఛాంబర్ నందు కలిసి కంపెనీ కార్యకలాపాలను వివరించారు. పూల్ క్యాంపస్ డ్రైవ్‌లో భాగంగా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లోని అరబిందో ఫార్మా ఫౌండేషన్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నాలుగు నెలల పాటు స్టయిఫండ్‌తో కూడిన శిక్షణనిచ్చి కంపెనీకి చెందిన యూనిట్‌లలో పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ సహకారంతో ఎంటెక్ కోర్సులు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నామని, అలాగే ఎం.ఫార్మశీ కోర్సులు కూడా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని, దీని ద్వారా పరిశ్రమలకు అనుగుణంగా విద్యార్థులుతమనైపుణ్యాలను మెరుగుపర్చు కోవడం జరుగుతుందని ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు.



ఈ పూల్ క్యాంపస్ డ్రైవ్‌లో అరబిందో ఫార్మా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఐఐఐపిటి డైరెక్టర్ ప్రొ.బి.టి.కృష్ణ, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ & టెక్నాలజీస్ డైరెక్టర్ ప్రొ.కె.పద్మప్రియలు తెలిపారు. జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలలతో పాటు ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల నుండి సుమారుగా 300 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు రిజిస్ట్రేషన్ చేసుకోగా పూల్ క్యాంపస్ డ్రైవ్‌కు 200మంది హాజరయ్యారని, వీరిలో 150మంది ఆన్‌లైన్ ఎగ్జామ్‌లో అర్హత సాధించి టెక్నికల్ రౌండ్‌కు ఎంపికయ్యారన్నారు.అనంతరం అలూమ్ని ఆడిటోరియం నందు అరబిందో ఫార్మా లిమిటెడ్ కంపెనీ ప్రొఫైల్‌ను, కంపెనీ ప్రొడక్షన్, జీతభత్యాలు, అలవెన్స్‌లు తదితర అంశాలపై హెచ్‌ఆర్ మేనేజర్‌లు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అరబిందో ఫార్మా లిమిటెడ్ కంపెనీని 1986లో ఏర్పాటు చేశారని, సుమారుగా 22వేల మందికి పైగా ఉద్యోగులున్నారన్నారు.

ప్రపంచవ్యాప్తంగా కంపెనీకి సంబంధించిన 8 పరిశోధనాభివృద్ధి సెంటర్లలో 1700మంది సైంటిస్ట్‌లు, నిపుణులు పనిచేస్తున్నారన్నారు. పూల్ క్యాంపస్ డ్రైవ్‌కు హాజరైన విద్యార్థులకు స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ & టెక్నాలజీస్ విభాగాధిపతి డా.బి.భవానీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ఎగ్జామ్, వ్రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్ నిర్వహించారు. అనంతరం ప్లేస్‌మెంట్ ఆఫీస్ వద్ద టెక్నికల్ రౌండ్‌లో ఎంపికైన అభ్యర్థులకు అరబిందో ఫార్మా లిమిటెడ్ కంపెనీ మేనేజర్లు హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ నిర్వహించారు.

ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థుల జాబితాను త్వరలో వెల్లడిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా లిమిటెడ్ కంపెనీ సీనియర్ మేనేజర్‌లు లీలా మాధురి, వెంకటేష్, హెచ్‌ఆర్ మేనేజర్‌లు వీరేంద్ర, శ్రవణ్, జెఎన్‌టియుకె ఫార్మశీ విభాగం అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమ నాయకురాలు కస్తూరిబాయి గాంధీ



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ భార్యగా భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని నిర్బంధాలను ఎదుర్కొన్న వీర వనితకస్తూరిబాయి గాంధీ అని ప్రముఖ సాహిత్యవేత్త డాక్టర్ శిరీష పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో కస్తూరిబాయి గాంధీ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1869 ఏప్రిల్ 11న పోర్‌బందర్‌లో జన్మించిన కస్తూరిబాయి భర్త అయిన గాంధీజీ విదేశీ విద్య కోసం తన పుట్టింటి వారిచ్చిన బంగారు నగలను త్యాగం చేసిందని అన్నారు. మహాత్మా గాంధీ చేపట్టిన అన్ని ఉద్యమాలలో ఆమె చురుకుగా పాల్గొని ఆరుసార్లు జైలు శిక్ష అనుభవించారని అన్నారు.

స్వాతంత్రం రాకముందే ఆమె అనారోగ్యంతో కన్నుమూశారని శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, దిలీప్ కుమార్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** సమాజంలో అణచివేతకు గురికాబడిన అణగారిన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ సమ సమాజ స్థాపనకే నిరంతరం శ్రమించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంస్కర్త అని సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సమానమేనని వర్గ విభేదాలు లేని సమ సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా పనిచేశారని అన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని కాంక్షించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. మహిళలు వంటింటికే పరిమితమైన ఆనాటి రోజుల్లో తన భార్య సావిత్రిబాయి పూలేను చదివించడంతోపాటు మహిళలందరూ చదువుకోవాలనే సంకల్పంతో సావిత్రిబాయి పూలే ద్వారా విద్యాసంస్థలను ప్రారంభించి మహిళలకు విద్య అందించిన మహెూన్నతుడు అని అన్నారు.అలాంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణ, కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ కుమార్, జనసేన కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ పెరుమాకా జయరాజు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు,బీసీ నాయకులు బర్ల శ్రీనివాస్, కాగిత రఘు, మేడూరి వీర్రాజు,మారిశెట్టి సతీష్, పొట్లూరి గాంధీ, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని పిఠాపురంలో పలు ప్రాంతాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని పిఠాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వర్మ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు ఘటించారు. దేశానికి స్వాతంత్ర్యం రావడానికి వందేళ్ల క్రితమే వర్ణ, కుల, లింగ వివక్షపై గళమెత్తి పోరాడి ప్రజలను చైతన్యపరచిన దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు.

– జనసేన నాయకులు బి.ఎన్.రాజు కార్యాలయంలో..

పిఠాపురం స్థానిక కార్యాలయం నందు పిఠాపురం జనసేన నాయకులు రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బి.ఎన్.రాజు ఆధ్వర్యంలో బడుగు బలహీన ఆశా జ్యోతి పేదల పాలిట పెన్నిధి జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అంబేద్కర్, పూలే అడుగు జాడల్లో నడుస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా పనిచెయ్యడం చాల ఆనందంగా ఉందన్నారు.

– ఆర్ఆర్ బి హెచ్ఆర్ జూనియర్ కళాశాలలో...

పిఠాపురం ఆర్ఆర్బి హెచ్ఆర్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వి కేశవరావు అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే దార్శనికతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి.వి కాశీ విశ్వనాథం, సీనియర్ అద్యపకులు ఎం.సుందరయ్య, అధ్యాపకులు జె. మాధవి, ఉన్నిసా తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

– ఏపీయుడబ్ల్యూజే డిమాండ్



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో జరిగిన సంఘటనలకు సంబంధించి సాక్షి సంపాదకులు ధనుంజయరెడ్డి మరియు విలేకరులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తపేట ప్రెస్ క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంగా ఉన్న పత్రిక వ్యవస్థపై,విలేకరులపైన అమానుషంగా దాడులు జరపడం,కేసులు నమోదు చేయడం దారుణమని అన్నారు. ఏపీయుడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ అన్యాయంగా,అక్రమంగా సాక్షి విలేకరులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సాక్షి సంపాదకులు విలేకరులు పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యగా అక్రమ కేసులు బనాయించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

అక్రమ కేసులను ఉపసంహరిం చుకోవాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం కొత్తపేటలో తహశీల్దార్ వై.రాంబాబుకు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ జగతా రాంబాబు,కార్యవర్గ సభ్యుడు అడపా ప్రసాద్ కొత్తపేట ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి జితేంద్ర, కోశాధికారి శ్రీకాకుళపు బాబి, జాయింట్ సెక్రటరీ చోడపనీడి ఏసు,బొరుసు సాయి తదితరులు పాల్గొన్నారు.

# మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె

**- వక్ఫ్ చట్ట సవరణ రాజ్యాంగ విరుద్ధం**
**- 17 సీపీఐ నేత రామకృష్ణ పర్యటన ను జయప్రదం చేయండి**
**- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో మైనారిటీలకు, దళితులకు, క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బిజెపి తన హిందుత్వం మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ము తూ అనేక దాడులు చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు వెల్లడించారు. శుక్రవారం ఉదయం స్థానిక జట్ల సంఘము కార్యాలయములో యూనియన్ మేస్త్రీల సమావేశం జట్ల సంఘము అధ్యక్షులు కుండ్రపు రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణ ద్వారా ముస్లింల ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టనున్నారని ఆరోపించారు. ఈ చట్టం ముస్లిం ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప, వక్ఫ్ ఆస్తులు అభివృద్ధికి కాదన్నారు. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత అంతర్జాతీయ రంగంలో వేగంగా మార్పులు వస్తున్నాయని భారత దేశంలో రాజకీయ పరిస్థితి చూస్తే బిజెపి పాలనలో నిరంకుశ హిందుత్వ కార్పొరేట్ రాజ్యం పట్టు మరింత బిగిసేలా చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నవని అన్నారు కార్మిక వర్గం, రైతాంగం, శ్రామిక వర్గంలో వివిధ తరగతులు చేసిన ఉమ్మడి పోరాటం వల్ల మోడీ ప్రభుత్వంపైన, అలాగే దాని హిందూత్వ కార్పొరేట్ అనుకూల విధానాలపైన వ్యతిరేకత మరింత బలోపేతమైందిని ఆయన అన్నారు.

గత మూడు దశాబ్దాలుగా అమెరికా అధిపత్యంలో సాగుతున్న అంతర్జాతీయ క్రమాన్ని రెండు మాసాల స్వల్ప వ్యవధిలో ట్రంప్ ప్రభుత్వం తలకిందులుగా మార్చింది. 'అమెరికానే ప్రప్రథమం. అమెరికా మళ్లీ గొప్ప స్థానంలోకి' వంటి నినాదాలతో ట్రంప్ అత్యంత వేగంగా సామ్రాజ్యవాద దుందుడుకు దాడికి సిద్ధమైపోయాడనేది స్పష్టంగా కనిపిస్తోందిని ఆయన అన్నారు. ఇది దాని సన్నిహిత మిత్రులైన నాటో, యూరప్‌లతో అమెరికా సంబంధాలపై ప్రభావం చూపిస్తుందిని దక్షిణాఫ్రికా వంటి పేద దేశాలలో శత్రుపూరితమైన చొరబాటులను పెంచుతున్నదిని పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న ఘోరమైన మరణహోమ దాడికి వత్తాసునిస్తుందిని ఆయన పేర్కొన్నారు

ఈ కారణాల వల్లనే ట్రంప్ అధ్యక్ష కాలం ఇప్పటి వరకూ స్తబ్దుగా వున్న



సామ్రాజ్యవాదుల అంతర్గత ఘర్షణలతో సహా అన్ని రకాలైన ప్రధాన సామాజిక వైరుధ్యాలను తీవ్రతరం చేసింది అన్నారు. సుంకాలు, వీసాల విషయంలో ట్రంప్ సర్కారు భారత దేశానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నా పట్టించుకోకుండా నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వం నిశ్చలమైన మద్దతునిస్తూనే ఉంది.

అమెరికా సామ్రాజ్య వాదపు సరికొత్త దుందుడుకు పాత్రకూ భారతదేశం అండగా వుండడం గమనార్హం అని మధు అన్నారు. కార్పొరేట్ అనుకూల నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా సాగే వర్గ పోరాటాలు, ప్రజా పోరాటాల ద్వారా మోడీ ప్రభుత్వానికి, బిజెపికి వ్యతిరేకంగా పోరాడాలిని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై బిజెపి చేస్తున్న నిరంకుశ దాడులనూ రాజ్యాంగాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను దెబ్బ తీసే నిరంకుశ చట్టాలకు వ్యతిరేకంగా అన్ని లౌకిక ప్రజాస్వామ్య శక్తులతో కలిసి పని చేయాలని ఈ దృక్పథంతో పార్టీ 'ఇండియా' వేదిక వంటి లౌకిక ప్రతిపక్ష శక్తుల విశాల వేదికలను కొనసాగించడానికి కృషి చేస్తుందిని మధు అన్నారు. ఆహార భద్రత, మహిళలపై అత్యాచారాలు, జాతీయ విద్యా విధానం, నిరుద్యోగం వంటి అంశాలపై మహిళలు, విద్యార్థులు, యువత రంగంలో నిలిచి పోరాడుతున్నారు. రాబోయే రోజుల్లో నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటనను విస్తృతపరచాలిని పిలుపునిచ్చారు కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ల విధింపునకు వ్యతిరేకంగా ఇప్పటికే కేంద్ర కార్మిక సంఘాలు మే 20వ తేదీన ఒకరోజు సమ్మె ను అన్ని వర్గాల జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు, సంఘము కార్యదర్శి సప్ప రమణ, అధికార బడి దేముడు బాబు, అప్పల నాయుడు , నల్ల రామారావు, దుర్గా ప్రసాద్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను సత్కరించిన ఎంపీపీ గొల్లపల్లి..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** అంకితభావంతో పనిచేస్తే తప్పక గుర్తింపు లభిస్తుందని గొల్లపల్లి బుజ్జి అన్నారు. శుక్రవారం ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సూర్యనారాయణ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ బెజవాడ సత్యనారాయణలను దుస్సాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుజ్జి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకంలో అంకితభావంతో పనిచేయడం వల్లే జిల్లాలో నాలుగో ర్యాంకు దక్కిందన్నారు. ఈ సందర్భంగా సిబ్బందినిఅభినందించారు. మరింత ఉత్సాహంతో పని చేస్తే మండలాన్ని అభివృద్ధి కోసం వైపు నడిపించేందుకు తను వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# అనిల్ రావిపూడి, రోజా న్యాయనిర్ణేతలుగా డ్రామా జూనియర్స్ సీజన్ 8

**- ఈ శనివారం రాత్రి 9 గంటలకు.. మీ జీ తెలుగులో!**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** తెలుగు ప్రేక్షకులకు ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలని అందిస్తూ వినోదం పంచుతున్న ఛానల్ జీ తెలుగు. చిన్నారుల్లోని ప్రతిభను వెలికితీస్తూ ప్రేక్షకాదరణతో విజయ వంతంగా 7 సీజన్లు పూర్తి చేసుకున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ 8 ఏప్రిల్ 12న, ప్రారంభం కానుంది , ప్రతి శనివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో.! సంవత్సరాల నుంచి ప్రేక్షకులు హృదయాలను గెలుచుకున్న డ్రామా జూనియర్స్ 8వ సీజన్‌తో మరోసారి ప్రేక్షకులకు వినోదం పంచేందుకు సిద్ధమైంది. తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్‌లోని పిల్లల్లో దాగున్న నటనా ప్రతిభను వెలికి తీసే ఉద్దేశ్యంతో కొత్త సీజన్ని ప్రారంభిస్తోంది. ఈ షో ను ఎవర్గ్రీన్ ఎనర్జిటిక్ యాంకర్ సుధీర్ హోస్ట్ చేయనున్నారు. పిల్లల స్కిట్లకీ, సుధీర్ కామెడీ పంచులు, టైమింగ్ తోడైతే ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వడం ఖాయం. ప్రతిభ గల చిన్నారులను మరింత ప్రోత్సహించి వారిని ఆశీర్వదించేందుకు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి, నటి రోజా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. వరుస హిట్ సినిమాలతో సక్సెస్ఫుల్ డైరెక్టర్ గా రాణిస్తున్న అనిల్




రావిపుడి జీ తెలుగు డ్రామా జూనియర్స్ 8 షో ద్వారా బుల్లితెరపై మొదటిసారిగా న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తూ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. ఇక, డ్రామా జూనియర్స్ సీజన్ 8 గ్రాండ్ లాంచ్ ఎపిసోడ్ ముఖ్య అతిథులుగా ప్రముఖ నటులు జగపతి బాబు, ఆమని హాజరై చిన్నారుల్లో మరింత ఉత్సాహం నింపనున్నారు. వీళ్ళ నటనా ప్రతిభ కనబరిచే అద్భుతమైన ప్రదర్శనలు, సరదా సంభాషణలతో డ్రామా జూనియర్స్ సీజన్ 8 ఘనంగా ప్రారంభం కానుంది. ఇక, ఈ సీజన్లో పాల్గొనే చిన్నారులు రెండు జట్లు బాయ్స్ టీమ్, గర్ల్స్ టీమ్ గా తలపడనున్నారు. గర్ల్స్ టీమ్‌కి యాంకర్ లాస్య, బాయ్స్ టీమ్ కి త్రినయని సీరియల్ తో జీ తెలుగు ప్రేక్షకులను అలరించిన నయని మెంటర్లుగా వ్యవహరిస్తున్నారు. మెంటర్ల సారథ్యంలో అలరించే స్కిట్స్ తో అంతులేని వినోదం పంచే ఈ కార్యక్రమాన్ని జీ తెలుగు వేదికగా ప్రతి శనివారం మీరూ తప్పకుండా చూడండి.!

## విద్యా బాలమందిర్‌లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామోజు అనురాధ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ పూలే మహారాష్ట్రలో సతార జిల్లాలో 1827 ఏప్రిల్ 11 తేదీన జన్మించారు. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసంస్కర్త ఈయన భార్య సావిత్రి భాయి భారతదేశంలో మహిళ విద్యకు మార్గదర్శకులు జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాలకు తోడుగా అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారు ఈయన నవంబరు 28 తేదీన 1890లో స్వర్గస్తులైనారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెరవలి ఐసిడిఎస్‌లో పోషన్ పక్వాడా కార్యక్రమం



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఐసిడిఎస్ కార్యాలయంలో ఏప్రిల్ 10వ తేదీ పోషన్ పక్వాడ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్చార్జి ఎంపీడీవో సిహెచ్ వెంకటరమణ, సిడిపిఓ శ్రీలక్ష్మిలు ఈ కార్యక్రమం విశిష్టతను తెలియజేశారు. పెరవలి మండల స్థాయిలో జరిగిన ఈ పోషణ పక్వాడ కార్యక్రమములో గర్భవతులకు,బాలింతలక, తల్లులకు పౌష్టిక ఆహారం గురించి, పోషకాలు కలిగిన ఆహారం గురించి, తల్లి పాలు గురించి, అనుబంధ ఆహారం గురించి, హెల్త్ కేర్ గురించి, పరిశుభ్రత గురించి వివరించారు.ఈ కార్యక్రములో ఇన్చార్జ్ ఎంపీడీవో సిహెచ్ వెంకటరమణ, ఐసిడిస్ సీడీపీవో ఎమ్. శ్రీ లక్ష్మి , సూపర్వైజర్స్, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, గర్భవతులు, బాలింతలు, తల్లులు హాజరయ్యారు.

## ఆదిత్య యూనివర్శిటీ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఎక్స్-పో-2కె25



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రాజెక్స్ ఎక్స్-పో 2కె25 ఒక రోజు ప్రాజెక్స్ ప్రదర్శన ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. రమాశ్రీ, డీన్ డా. సంజయ్ డోలా విభాగాధిపతి డా.ఎం. వంశీకృష్ణ విచ్చేసి ఈ వర్క్‌షాప్ ఘనంగా ప్రారంభించారు. సి.ఏ నాలుగవ సెమిస్టర్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్ లు ఎంతో విజ్ఞానదాయకంగా ఆకట్టుకున్నాయి. మొదటి సంవత్సరం ఎం.సి.ఏ విద్యార్థులకు ఈ ప్రాజెక్టులు ఎంతో ప్రేరణ కల్గించాయి. ఈ ప్రాజెక్టు ఎక్స్పో ద్వారా ఎంతో విజ్ఞానం పొందామని అనేక నూతన అంశాలను తెలుసుకోవడానికి మా విద్యార్థుల ఆలోచనలు పరస్పరం పంచుకోవడానికి ఎంతో ఉపయోగపడింది అని విద్యారులు ఆనందం వ్యక్తం చేసారు. ఇటువంటి ప్రాజెక్టు ఎక్స్పో లు తరుచు నిర్వహించాలని అతిథులు సూచించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

**- ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దాం**
**- సమ సమాజ స్థాపనకు చేయూతనిద్దాం**
**- జ్యోతిరావు పూలే జయంతి వేడుకలో**
**కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ప్రముఖ సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా కీర్తింపబడుతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. మహాత్మ పూలే జయంతి సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గంలో జరిగిన పలు జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కార్యాలయంలోనూ, ద్రాక్షరామం కూడలిలోనూ, మున్సిపల్ కార్యాలయం లోనూ వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ ఇన్చార్జ్ పొలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులుతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం పాల్గొని మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన అట్టడుగు వర్గాల పీడిత ప్రజల కోసం ఎనలేని సేవలు, త్యాగాలు చేశారని గుర్తు చేశారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం, స్త్రీ జాతి అభ్యున్నతి, విద్య కోసం అలుపెరగని కృషి చేశారని కొనియా డారు. సామాజిక న్యాయం, మహిళా సాధికారత లక్ష్యంగా పూలే చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచన విధానాలు యావత్ భారతదేశానికి స్ఫూర్తి దాయకంగా, భావితరాలకు, నేటి ఆధునిక సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి అనటం అతిశయోక్తి కాదన్నారు. అలాగే కుల వ్యవస్థ నిర్మూలన కోసం, మహిళా లోకం అభివృద్ధి కోసం 'సత్యశోధక్ సమాజ్'ను పూణేలో స్థాపించి ఎనలేని సేవలు అందించారన్నారు. పూలే ఆశయాలు, ఆదర్శాలు పాటించడం ద్వారా సమ సమాజాన్ని, సాధికారతను సాధించగలమని అన్నారు. రామచం ద్రపురం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ స్త్రీ జనోదరణ కోసం మహాత్మ పూలేతో పాటు, ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే కూడా ఎనలేని కృషి చేశారన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సహించి, సమాజంలో మూఢాచారాలను నిర్మూలించేందుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి, రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాలరావు, ఎజిపి కమల కుమారి, రామచంద్రపురం నియోజకవర్గ కూటమి నాయకులు,కార్యకర్తలు, పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకి నివాళులు అర్పించిన చిర్ల జగ్గిరెడ్డి




రావులపాలెం, మేజర్ న్యూస్ : రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి డేవిడ్ రాజు, మార్గాన్ని గంగాధర్, బొక్క ప్రసాద్, దొమ్మేటి అర్జున్, కుడుపూడి శ్రీనివాసరావు, కే.కృష్ణారెడ్డి, గంధం అన్నవరం, జనపరెడ్డి కృష్ణంరాజు, కప్పడ్ రవి, శ్రీను, గొలుగూరి మునిరెడ్డి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా మైనింగ్ క్వారీలు

**- మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో మైనింగ్ క్వారీలు అధికారులు ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు ఆరోపిం చారు. గిరిజన ప్రాంతాల్లో మైనింగ్ నిర్వహిం చాలంటే గిరిజన సొసైటీలు ద్వారానే నిర్వహించాలన్నారు. గతంలో రంపచోడవరం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సర్వ సభ్య సమావేశంలో మాజీ ఎంపీ టి. రత్నబాయి ఇదే అంశం లేవనెత్తితే ఆ మైనింగ్ క్వారీలు నిలుపుదల చేస్తారన్నారు. ఆతర్వాత క్వారీ యజమానులు హైకోర్టు వెళ్లి స్టే తెచ్చుకున్నారని, అయితే కోర్టు స్టే ఎంతకాలం కొనసాగుతుందని ఆయన ప్రశ్నించారు. కాగా సంబంధిత అధికారులు ఆ స్టే వెకేట్ చేయించారా? ప్రస్తుతం ఇంకా స్టే మీదనే కొనసాగుతున్నాయా? అని ఆయన ప్రశ్నించారు. కాగా రెండు రోజులు క్రితం ఐటీడీఏ, రెవిన్యూ అధికారులు నిర్వహించిన సమీక్షా సమావేశంలో రంపచోడవరం గిరిజన ప్రాంతాల్లో 33 క్వారీలు ఉన్నాయని, కేవలం 14 క్వారీలకు మాత్రమే అనుమతులు ఉన్నాయి కాబట్టి సొసైటీలు ఏర్పాటు చేసుకోమని అధికారులు సలహా ఇచ్చారని పేర్కొన్నారు. గిరిజన గ్రామాల్లో అనుమతులు లేని క్వారీలను వెంటనే నిలుపుదల చెయ్యాలని, ఇంతకాలం ప్రభుత్వ అనుమతులు లేకుండా, సొసైటీలు లేకుండా చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు.

# సాంఘిక సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతిరావు పూలే



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** సామాజిక పరివర్తన ఉద్యమాలకి బలమైన పునాది వేసిన ప్రముఖ గొప్ప వ్యక్తులలో మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని, సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు ఆధునిక సంస్కారణాల పితామ హుడు మహాత్మా పూలే అని మాస్టర్ అమృతరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులందరూ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం అయన మాట్లాడుతూ పూలే జీవిత్ర చరిత్ర తెలియజేస్తూ వివరించారు. ఐన గోవిందరావు పూలే చిమ్నాబాయి దంపతులకు మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఏప్రిల్ 11, 1827 సంవత్సరంలో జ్యోతిరావు పూలే జన్మించాడు. పూలేకి 13 ఎండ్లకి 9 సంవత్సరాల సావిత్రితో బాల్య వివాహం జరిగింది. శివాజీ, జార్జ్ వాషింగ్టన్ ల జీవిత చరిత్రలు ప్రభావితం చేయడం మూలంగా పూలేలో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు ఎక్కువగా ఉండేవి. థామస్ రచించిన మానవ హక్కులు అనే పుస్తకం పూలే ఆలోచనలని ఎక్కువ ప్రభావితం చేసింది. సమాజంలో సగభాగం ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించేవాడు. తన భార్య సావిత్రికి స్వయంగా విద్యా బుద్ధులు నేర్పి పాఠశాలకు పంపాడు. 1848 ఆగస్టులో బాలికల కోసం మొట్టమొదటి పాఠశాలను పూణేలో స్థాపించాడు. వితంతు వివాహాల గురించి పూలే ప్రజల్లో విప్లవాత్మక చైతన్యాన్ని తీసుకువచ్చాడు. స్వయంగా పూలే దంపతులు వితంతు వివాహాలు జరిపించారు. 1864 లో బాల హత్య ప్రతిబంధక్ గృహాన్ని స్థాపించి వితంతువులైన గర్భిణీ స్త్రీలకు అందులో ఆశ్రయాన్ని కల్పించారు, దేశంలో ఇటువంటి స్థావరం కల్పిం చడం అదే మొదటిసారి. 1872లో ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ వితంతు కుమారుడ్ని పూలే దంపతులు దత్తత తీసుకున్నారు. సామాజిక రుగ్మతలు లేని హేతుబద్ధమైన మానవత్వం ఉండే సమ సమాజాన్ని స్థాపించడానికి, సత్యాన్ని మాత్రమే ప్రచారం చేయడం కోసం, శాస్త్రీయబద్ధమైన సమాజ నిర్మాణం కోసం 1873 సెప్టెంబర్ 24 న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. మనుధర్మ శాస్త్రం మూలంగా అగ్రవర్ణాల కింద శూద్ర, అతిశుద్ర ప్రజలు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా ఏ విధంగా దోపిడీ చేయబడి బానిసలుగా అయ్యారో 1873లో గులాంగిరి (బానిసత్వం) అనే పుస్తకం రచించి అందులో క్లుప్తంగా వర్ణించాడు. ప్రాచీన కాలంలో గౌతమ బుద్ధుని తర్వాత అంటరానితనం, కుల నిర్మూలన, మహిళోద్ధరణ కోసం స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువలు కలిగిన సమ సమాజ స్థాపన కోసం పాటుపడిన గొప్ప వ్యక్తుల్లో, ప్రజల చేతనే మహాత్మా అని పిలిపించుకోబడిన మహనీయులు జ్యోతిరావు పూలేని ఆధునిక బుద్ధునిగా చూడడంలో ఎలాంటి అతియశోక్తి లేదు. నేటి ఆధునిక ప్రజాస్వామ్య ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల్ని సంపూర్ణంగా అమలు చేస్తూ, సంఘ సంస్కరణ కోసం పూలే దంపతులు చేసిన త్యాగాలు చిరస్మరణీయం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సరాగుల జ్యోతిబసు, కొల్లి నిర్మల కుమారి, వెంకట్రావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదుర్గ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని ఉచ్చిలి కాలువరేవులో వేంచేసియున్న శ్రీ విజయ దుర్గ అమ్మవారి 14వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. అర్చకులు కొత్తలంక రాంబాబు శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని నదీ జలాలను తీసుకువచ్చి అభిషేక క్రతువును నిర్వహిం పజేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలన్నీ భవాని మాత స్మరణతో మర్మోగాయి. శనివారం వివిధ పూజా కార్యక్రమాలతో పాటు భారీ అన్న సామారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలియజేసింది.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు సందర్భంగా ఎంపీడీవో వెంకట్ రామన్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాట ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగలిగామని, ఆ మహనీయుల్లో జ్యోతి రావు పూలే ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి వి.రామస్వారూప్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, మండల విద్యాశాఖ సిబ్బంది ఉన్నారు.

## బీవీసీలో ప్రసంగ నైపుణ్యాలపై కార్యశాల





అల్లవరం,మేజర్న్యూస్ : స్థానిక బోనం వెంకట చలమయ్య ఇంజనీరింగ్ కళాశాలలో మొద టి సంవత్సరం విద్యార్థులకు ప్రసంగ నైపుణ్యాలపై ఒకరోజు కార్యశాల జరిగింది. విద్యా ర్థులు మంచి వక్తలుగా రూపుది ద్దుకొని తద్వారా జనసామా న్యాన్ని ప్రభావితం చేసే ప్రజా సేవకులుగా, ప్రతినిధు లుగా, ఉద్యోగ రంగంలో అలాగే పారిశ్రామిక రంగంలో ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారని ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ వక్త, యూటీఎఫ్ నాయకులు టి.కామేశ్వరరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ముందుగా సభాధ్యక్షత వహించిన లిప్రిన్సిపాల్ డాక్టర్ డి.వ ుహేశ్వర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రసంగ నైపుణ్యాల ప్రాముఖ్యతను సోదాహరణంగా వివరించారు. టి.కామేశ్వ రరావు తన ప్రసంగంలో ఒక అంశంపై మాట్లాడటానికి సమకాలీన పరిస్థి తులపై అవగాహన కలిగి ఉండడాన్ని, చక్కని ప్రిపరేషన్తో ఆకర్షణీయంగా ఒక విష యాన్ని తెలియచేయడానికి ప్రసంగించటానికి అలవర్చు కోవాల్సిన ఆలోచన విధానాన్ని గురించి తెలియజేశారు. ముఖ్యంగా పుస్తక పఠనం ద్వారా ఎన్నో ఆసక్తికరమైన విషయాలను ఆకళింపు చేసుకోగల గుతారని వివరించారు. కొందరు విద్యార్థుల చేత మాట్లాడి ంచి, వారి ప్రసంగాన్ని ఏ విధంగా మలుచుకోవచ్చో తర్ఫీదుని చ్చారు. సైన్స్ & హ్యుమానిటీస్ మరియు కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ సెల్ సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్- ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.ప్రవీణ్, ఏ.దుర్గా మాధురి, డాక్టర్ శ్రీపాద రామకృష్ణ ప్రసంగించగా, వివిధ విభాగాల అధిప తులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులను బివిసి విద్యాసంస్థల అధినేత బోనం కనకయ్య, చైర్మన్ బోనం కృష్ణ సతీష్ లు అభినందించారు.

# రాజమహేంద్రవరం అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ (రుడా)

- అనధికార లే ఔట్లపై చర్యలు తీసుకుంటాం
- రుడా వైస్ చైర్మన్ కేతన్ గార్గ్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రుడా పరిధిలోని అనధికార లే ఔట్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రుడా వైస్ చైర్మన్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. ది.11-04-2025 తేదిన రుడా చైర్ పర్సన్ బొడ్డు వెంకట రమణ చౌదరి సూచనల మేరకు, వైస్‌చైర్‌పర్సన్ కేతన్ గార్గ్ రుడా పరిధిలోని గ్రామ పంచాయితీ కార్యదర్శులతో 'అనధికార లే అవుట్'లపై తీసుకొనబడుతున్న ఎన్ ఫోర్స్ మెంట్ చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పలు ఆదేశములు జారీ చేశారు. ప్రత్యేకించి అనధికార లేఅవుట్‌ల వల్ల ప్రజలకు, సమాజానికి జరుగు చున్న నష్టాలను, డెవెలప్ మెంట్ ఛార్జీల రూపంలో పంచాయతీలు కోల్పోతున్న ఆదాయము, తద్వారా పంచాయతీ పరిధిలో చేపట్టు మౌలిక వసతులు కలిగే అడ్డంకులు మొదలుగు వానిపై అవగాహన కల్పించటం జరిగినది. రాబోయే మొదటి వారం రోజుల్లో ఆయా పంచాయితి పరిధిలోని ప్రతీ అనధికార లే అవుట్ ను గుర్తించి, వాటికి ఎ. పి. ఎమ్. ఆర్. యూ. డి. ఏ ఆక్ట్ సెక్షన్ 89 ప్రకారం జారీ చేయవలసిన ప్రొవిజినల్ ఆర్డర్ నోటిస్, కన్ఫర్మేషన్ ఆర్డర్ నోటీస్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ చర్యలయిన సరిహద్దు రాళ్ళు తీసివేయుట, రోడ్డు లను తొలగించుట, హెచ్చరిక బోర్డు లు పెట్టుట, పంచాయతీ ఆఫీస్ నోటీస్ బోర్డు మరియు ముఖ్య ప్రదేశములలో సదరు అనధికార లే అవుట్ వివరములు ప్రదర్శించుట మొదలగు చర్యలు తీసుకోవల సినదిగా ఆదేశించినారు. మరియు ఈ కార్యక్రమం అమలు తీరుపై ప్రత్యేక బృందాలతో తనిఖీ నిర్వహించి, నివేదికల ప్రకారం నిర్లక్ష్యం వహించే పంచాయతీ కార్య దర్శి లపై క్రమశిక్షణా చర్యలకు సిఫార్స్ చేయటం జరుగుతుంది అని తెలిపారు. లే అవుట్ డెవెలపర్‌లకు, ప్రజలకు ప్రింట్, ఎలె క్ట్రానిక్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని కోరారు. ఇకపై ప్రతీ వారం అనధికార లేఅవుట్ లపై నిర్వహించే సమీక్షలో డిస్ట్రిక్ట్ పంచాయత్ ఆఫీసర్, డివిజినల్ పంచాయత్ ఆఫీసర్, ఈ.ఓ.పి.ఆర్.డి, ఎమ్.పి.డి.ఓలు మరియు ప్రతీ పంచయతీ కార్యదర్శి తప్పనిసరిగా పాల్గొని, నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఈ వీడియొ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న తొర్రేడు,నరేంద్ర పురం, హుకుం పేట, బొమ్మూరు, దేవరపల్లి, మొదలగు పంచయతీ కార్యదర్శులు తీసుకొన్న చర్యలపై వివరణ తీసుకొన్నారు. రుడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ జి.వి. ఎస్. ఎన్. మూర్తి మాట్లాడుతూ రుడా పరిధిలోని ఆయా గ్రామాలలో ఇప్పటికే గుర్తించబడిన '1354 ఎకరాలలోని' అనధికార లేఅవుట్ వివరములు తెలుపుతూ, వాటిపై రుడా కార్యాలయములో పరిశీలన జరుతుందని, తదుపరి కార్యాచరణ ప్రణాళికను వివరించి, అనధికార లేఅవుట్ ను ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్ పేట్రన్ చేయుటకు అవసరమగు సర్వే నెంబర్ల యొక్క ఎఫ్. ఎమ్.బిలు, అడంగల్ కాపీలు,రఫ్ స్కెచ్, రిజి స్టర్డ్ సేల్ డీడ్ వగైరాలు సమర్పించి రుడా కార్యాలయము ద్వారా క్రమ బద్ధీకరించుటకు వీలు అవుతు ందని ఆయా గ్రామాల కార్యా దర్శులు ఈ అవకాశమును వినియోగించుకోవాలి అని తెలిపారు. అనధికార లే అవుట్‌లలోని రోడ్డులను స్వాధీన పరుచుకోరాదని తెలిపారు. మరియు అనధికార లే అవుట్‌లలో భవన నిర్మాణ అనుమతులు ఈయరాదని తెలిపారు. రుడా ప్లానింగ్ ఆఫీసర్ నార్కెడిమిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ కార్యాదర్శులు నిర్వహించ వలసిన బిల్డింగ్ ప్లాన్ రిజిస్టర్, అనధికార కట్టడముల రిజిస్టర్, అనధికార లే అవుట్ రిజిస్టర్ మొదలగునవి తెలుపుతూ,. పంచాయితీలలో నిర్మాణ అనుమతులు 'ప్రిస్' యాప్ ద్వారా మాత్రమే ఇవ్వవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో రుడా ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాక్షిపై నమోదు చేసిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి...

- మీడియాకు సంకెళ్ళు వేయవద్దు
- పత్రికలపై ఆంక్షలు ప్రజాస్వామ్యానికి చెంపపెట్టు..
- అక్రమ కేసుకు నిరసనగా మండల ప్రెస్ క్లబ్ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత...




**ఆలమూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సాక్షి మీడియా ఎడిటర్ ఆర్.ధనుంజయ్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నమోదు చేసిన కేసును సత్వరమే ఉప సంహరించుకోవాలని ఆలమూరు ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. సాక్షి ఎడిటర్ ధనుజంయ్ రెడ్డి పై నమోదు చేసిన అక్రమ కేసును ఎత్తి వేయాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ కేజే.ప్రకాష్ బాబుకు ప్రెస్ క్లబ్ సభ్యులు వినతిపత్రం అందజేసారు. మీడియా ప్రతినిధులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సమంజసంకాదన్నారు. నిజాలను నిర్భయాలను ప్రచురిస్తూ, వాస్తవాలను వెలుగులోకి తీసుకు వస్తున్న సాక్షి పై ప్రభుత్వానికి అక్కసు తగదన్నారు. ఈ మేరకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు అందజేసారు. తాసిల్దార్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రభ లంకలపల్లి ఫణి చౌదరి, ఎస్‌ఎల్టి జీవి రాజు, నిఘా శ్రీనివాస్, ఏసిటీ మూర్రా మణిరాజు, విశాలాంధ్ర కె పూర్ణ రెడ్డి, టీవీ 49 చిట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.2,04,000లు విలువైన చోరీ బంగారం పట్టివేత






- మహిళా ముద్దాయి అరెస్ట్ : డిఎస్పీ సాయి ప్రశాంత్ వెల్లడి

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని గంగవరం పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన బంగారు వస్తువులు దొంగతనం కేసులో ముద్దాయిని అరెస్టు చేసి, వస్తువులు స్వాధీనం చేసుకున్నామని రంపచోడవరం డిఎస్పీ జి సాయి ప్రశాంత్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం సబ్ డివిజన్ అడ్డతీగల సర్కిల్ పరిధిలోని గంగవరం పోలీసు స్టేషన్‌లో రోలుపల్లి సూర్యకాంతం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని డిఎస్పీ తెలిపారు. ది.02.03.2025 ఉదయం సుమారు 10 గంటలు ప్రాంతంలో ఫిర్యాదు చేసిన మహిళ స్వగ్రామమైన వై.రామవరం మండలం పి.ఎర్రగొండ గ్రామం వెళ్ళుటకు తన ఇంటివద్ద బయలుదేరినట్టు తెలిపారు. కాగా తనకు చెందిన హేండ్ బ్యాగ్ లో బంగారు వస్తువులు నల్లపూసల త్రాడు-24 గ్రాములు, బంగారు ఛైను-16 గ్రాములు, 3 బంగారు ఉంగరాలు -11 గ్రాములు, ఫిర్యాదు మహిళ హ్యాండ్ బ్యాగ్‌లో పెట్టుకొని హ్యాండ్ బ్యాగ్ తన ఇంటి మెయిన్ గేటు వద్ద పెట్టి, మరచిపోయి తన సెల్‌ఫోన్ తెచ్చుకొనుటకు మరలా ఇంటిలోకి వెళ్ళి తిరిగి వచ్చేసరికి బంగారు వస్తువులు దొంగతనం చేసినట్టు వెల్లడించారు. మహిళ హ్యాండ్ బ్యాగ్‌కు ఉన్న జిప్ తీసి ఉన్నట్లు ఫిర్యాదు ఇచ్చిన మహిళకు అనుమానం వచ్చి బ్యాగ్ తెరచి చూడగా అందులో ఉండవలసిన బంగారు వస్తువులు దొంగతనం జరిగినట్లు గుర్తించారు. వెంటనే మహిళా సూర్యకాంతం పోలీసులకు ఫిర్యాదు చేయగా గంగవరం పోలీసులు కేసు నమోదు చేసినట్టు వివరించారు. ఆతర్వాత రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ పర్యవేక్షణలో అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నరసింహమూర్తి, గంగవరం ఎస్ఐ బి.వెంకటేష్ ఆధ్వర్యంలో రెండు టీములుగా ఏర్పడి, సిడిఆర్, సిసిటీవి ఫూటేజీ, సాంకేతిక పరిజ్ఞానం మొదలగు వాటిని ఉపయోగించి చాకచక్యంగా ముద్దాయి రోలుపల్లి లక్ష్మీ సౌజన్య నేరానికి పాల్పడ్డారని గుర్తించామని డిఎస్పీ తెలిపారు. ఆరోజు నుండి ముద్దాయి కోసం గాలించగా, ది.11.04.2025 న గంగవరం ఎస్ఐ మధ్యవర్తులు సమక్షంలో ముద్దాయిని గంగవరం సెంటర్‌లో అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.కాగా ముద్దాయి దగ్గర నుండి దొంగిలించబడిన బంగారు వస్తువులు నల్లపూసల త్రాడు -24 గ్రాములు, బంగారు ఛైను-16 గ్రాములు, 3 బంగారు ఉంగరాలు-11 గ్రాములను స్వాధీన పర్చుకున్నామన్నారు. వాటి మొత్తం విలువ 2,04,000 రూపాయలు ఉంటుందని డిఎస్పీ తెలిపారు. ఈ కేసులో ముద్దాయిని పట్టుకోవడంలో, చోరి సొత్తు రికవరీ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన అడ్డతీగల సిఐ, గంగవరం ఎస్ఐ, సిబ్బందిని రంపచోడవరం డిఎస్పీ సాయి ప్రశాంత్ అభినందించారు.

## ప్రత్యేక ఆధార్ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి - ఎంపిడిఓ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతీ ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండాలని ఎటపాక ఎంపిడిఓ అన్నారు. చింతూరు ఐటిడిఎ పిఓ అపూర్వ భరత్ ఆదేశాల మేరకు ఐటిడిఎ లోని పిఎంయూ విభాగం ఆధ్వర్యంలో ఎంపిడిఓ సూచనల ప్రకారం మండల పరిధిలో ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం గౌరీదేవిపేట పంచాయతీ కార్యాలయంలో ఐటిడిఎ ఆపరేటర్ పి.రామ కృష్ణ ఆధార్ క్యాంప్ నిర్వహించారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు శిబిరం పెట్టామన్నారు. క్యాంప్‌లో ఆధార్ కార్డు లేనివారికి కొత్త ఆధార్ కోసం ఆన్లైన్ చేస్తామని, పిల్లలకు కొత్తగా ఆధార్ కార్డు ఆన్లైన్ చేస్తున్నట్టు చెప్పారు. ఆధార్ కలిగి ఉన్నవాళ్లు అప్డేట్ చేస్తున్నామన్నారు. మండలంలో అన్నీ గ్రామ పంచాయతీల పరిధిలో ఈ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మార్చి 9 వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి సుబ్బయ్య, మహిళా పోలీస్ ఇందిరా, సంక్షేమ అధికారిని పద్మప్రియ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చినరాజప్ప



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసయున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ది చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని శుక్రవారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయ లక్ష్మి పర్యవేక్షణలో వేదపండితులు అమ్మ వారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసా దులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## అక్రమ బెల్టుషాపులపై 42 కేసులు నమోదు

- ఎక్సైజ్ సిఐ అర్జునరావు



**పెద్దా పురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల పెద్దాపురం, జగ్గంపేట, గండేపల్లి మండలాలలో నవంబర్ నుండి ఇప్పటివరకు అక్రమ బెల్టుషాపుల ద్వారా మద్యం అమ్మేవారిపై 42 కేసులు నమోదు చేసినట్లు పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి. అర్జునరావు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన తెలుపుతూ 42మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 76.59 లీ. డ్యూటీఫైడ్ లిక్కర్‌ను స్వాదీనం చేసుకోవడం జరిగిందని సిఐ తెలిపారు. అలాగే ఎవరైనా నాటుసారాయి తయారీ, అమ్మకం, రవాణా చేసినా, అక్రమ మద్యం సీసాలు అమ్మినా, రవాణా చేసినా వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, సిఐ అర్జునరావు తెలిపారు.

# అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన... మహిళోద్ధారకుడు మహాత్మా జ్యోతిరావు పూలే

- కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు
- ఆయన ఆశయాల్లో ఎవరైనా నడవాల్సిందే : మాజీ మంత్రి మల్లాది



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ సిటీ గర్ల్స్ పాలిటెక్నిక్ కళాశాల వద్ద మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు 93 బీసీ కులాల ఐక్యవేదిక మరియు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధన సమితి ఏర్పాటు అయిన సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, పుదుచ్చేరి రాష్ట్ర ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, సేఫ్ ఎమర్జెన్సీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ ముఖ్య అతిథులుగాఈకార్యక్రమంలోపాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా మాకిరెడ్డి భాస్కర్ గణేష్‌బాబు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాపూలే జీవితచరిత్రను బడుగు బలహీన వర్గాలకు తెలియపరచాలని కాకినాడ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలోని బీసీ కాలనీలలో ఈ మహానుభావుల విగ్రహాలు స్థాపించి రాబోయే కాలంలో విద్యార్థిని విద్యార్థులకు వీళ్ళ చరిత్ర ను ఒక స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, అంబేద్కర్ పూలేని గురువుగా తలుచుకుని వారు కూడా బడుగులకు ఓటు హక్కు ద్వారా అగ్రవర్ణాలను ఎదుర్కోవాలంటే బడుగులకు రాజ్యాధికారం వచ్చే దిశగా అంబేద్కర్ తీసుకున్న నిర్ణయం పట్ల బడుగు బలహీన వర్గాలకు ఓటు హక్కు ఒక ఆయుధముగా మలుచుకుని రాజ్యాధికారం కోసంపయనించాలని మాకిరెడ్డి భాస్కర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కాకినాడ శాసనసభ్యులు కొండబాబుతో గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో పూలే భవన్‌కు రెండు ఎకరాల స్థలంని ఐదుకోట్ల రూపాయలు భావననిర్మాణానికి కేటాయించడం జరిగిందిఅని,అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన కూడా చేయడం జరిగిందని కాకినాడ శాసనసభ్యులు కొండబాబు దృష్టిలో పెట్టి మాకు పూలే భవన్ స్థలమును కేటాయించి భవన నిర్మాణం చేయించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము, అలాగే వచ్చే సంవత్సరం పూలే జయంతి 200 సంవత్సరాలు వస్తున్న సందర్భంలో అమరావతిలో మహాత్మ జ్యోతిబాపూలే 200 అడుగుల ఎత్తు విగ్రహం స్థాపించాలని అలాగే ఈయన జన్మదినం రోజున ప్రభుత్వం సెలవు ప్రకటించాలని ఈ సందర్భంగా మాకిరెడ్డి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ చొల్లంగి వేణుగోపాల్, మల్లాడి రాజు, మెంటారావు, పొన్నగంటి సత్యనారాయణ, ఆవుపాటి ఉమా శంకర్, జల్లూరు సత్యనారాయణ,మహిళా అధ్యక్షురాలు ఏటుకూరి నాగమణి, తుమ్మల రమేష్,వమ్మీబాలాజీ, కుండల సాయికుమార్, గదుల సాయిబాబా, పెంకె శ్రీనివాస్ బాబా, నులుకుర్తివెంకటేశ్వరరావు, గుత్తుల శ్రీనివాస్, భీమరాజు, 44వ వాట్ ఇంచార్జ్ ఉమా శంకర్, యాసలపు దుర్గాప్రసాద్, ఎక్స్ సర్పంచ్ సింగంపల్లిబాబురావు, ఎక్స్ సర్పంచ్ గొంప్ప శ్రీనివాస్ తదితర బీసీ నాయకులు, నాయకురాలు పాల్గొన్నారు.

# 'మలేరియా' నిర్మూలన బాధ్యత అందరిదీ

- జిల్లా మలేరియా అధికారి తులసి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో 2030 నాటికి పూర్తిస్థాయిలో మలేరియా నిర్మూలించే బాధ్యత మనందరిపైన ఉందని జిల్లా మలేరియా అధికారి తులసి అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, డిఈఓ, వెలుగు ఎపిడి, ఎంపీడీవోలు, మండల విద్యాశాఖ అధికారులు, సబ్ యూనిట్ అధికారులు, సిడిపిఓలతో మలేరియా నిర్మూలనపై జిల్లా మలేరియా అధికారి తులసి, ఎడియం అండ్ హెచ్ఓ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి తులసి మాట్లాడుతూ 2030 నాటికి ఏజెన్సీ ప్రాంతంలో మలేరియా నిర్మూలించే విధంగా ప్రతీ గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా జ్వరాలు ఉన్న వారిని గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించి జ్వరాలకు మందులు అందజేయాలని ఆమె అన్నారు. ప్రతి గ్రామంలో దోమతెరలు ఇళ్లలో వేసుకోవాలని అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో మురుగునీరు చెత్తా చెదరం లేకుండా పరిశుభ్రంగా ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులతో కోఆర్డినేషన్ చేయాలన్నారు. ప్రతి గ్రామంలో దోమల అభివృద్ధి చెందకుండా మలేరియా స్ప్రేయింగ్ తో పాగింగ్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటిలో కచ్చితంగా మలేరియా స్ప్రేయింగ్ చేయాలన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు,వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారా యణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి. ప్రసాదశర్మ,ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వైద్య చికిత్సలతో ప్రసవ మరణాలు నియంత్రణ



కాకినాడ, మేజర్ న్యూస్ : మాతృత్వం అనేది స్త్రీలకు భగవంతుడిచ్చిన ఒక వరమని, ఇది వారికి ఒక పునర్జన్మ వంటిదని, అయితే ఆధునిక వైద్య చికిత్సలతో ప్రసవ మరణాలను చాలావరకు నియంత్రించడం జరిగిందని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్య పేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాన్ని మెరుగుపరి చేందుకు సురక్షితమైన ప్రసవాన్ని ప్రోత్సహించడం ఈ దినోత్సవ లక్ష్యమని అన్నారు. గర్భధారణ సమయంలో లేదా ప్రసవానంతరం 42 రోజుల్లోపు మరణిస్తే దానిని ప్రసూతి మరణంగా పేర్కొంటామని అన్నారు. మాతృత్వ మరణాలను నియంత్రించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుపలుసంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ఏఎన్ఎం,ఆశాకార్యకర్తల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంటుం దన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు పౌష్టి కాహారం అందజేయడం జరుగుతుందని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి ఆరోగ్యం కార్యక్రమం రూపకల్పన

- పోషక ఆహారలోపం,
  దీర్ఘ అనారోగ్యంతో బాధ పడుతున్న పిల్లల గుర్తింపు
- వారి ఆరోగ్యం మెరుగు పరిచే విధంగా
  "చిన్నారి ఆరోగ్యం"కు రూపకల్పన
- పోషణ అభియాన్ గోడప్రతి ఆవిష్కరణ
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో పోషక ఆహార లోపం, దీర్ఘ కాలిక అనారోగ్యంగా ఉన్న పిల్లల్ని గుర్తించి వారి ఆరోగ్యం మెరుగు పరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, "చిన్నారి ఆరోగ్యం" పేరిట కార్యక్రమానికి జిల్లాలో శ్రీకారం చుట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలియ చేశారు. శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ, డీ ఆర్ డి ఏ, వైద్య ఆరోగ్య శాఖ. తదితర సమన్వయ శాఖల అధికారులతో "చిన్నారీ ఆరోగ్యం 'కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత పోషణ అభియాన్ గోడప్రతి ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, సామాజిక బాధ్యత కింద పోషకాహారం లోపం ఉన్న, దీర్ఘ కాలిక అనారోగ్యం ఉన్న పిల్లల్ని గుర్తించి సాధారణ స్థితికి తీసుకుని రావడం లో భాగంగా " చిన్నారి ఆరోగ్యం కార్యక్రమం కు రూపకల్పన చెయ్యడం జరుగుతొందని తెలిపారు. టీబీ తో బాధపడుతున్న పిల్లలు, హెచ్ఐవి, తల సేమియా, సికిల్సెల్ తల సేమియా. దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లల్ని గుర్తించి, వారి ఆరోగ్య స్థితి గతులను గుర్తించి, తగిన వైద్య సహాయం అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రతి నెల పిల్లలు ఆరోగ్యం పరీక్షించి మెడికల్ ఆఫీసర్ ద్వారా ఆరోగ్య పరీక్షలు చేసి,వారిఆరోగ్యం మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవడం జరు గుతుందని తెలిపారు. గతంలో చేపట్టిన బంగారుకొండ కార్యక్రమానికి మరింత సమర్థవంతంగా అమలు చేసే దిశలో చిన్నారి ఆరోగ్యం కార్యక్రమం రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. గుర్తించిన పిల్లలకి ప్రతి నెల "చిన్నారి ఆరోగ్యం" కిట్లను ఒకటో తేదీ నుండి 5 వ తేదీ వరకు అందచెయ్యడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పిల్లల గుర్తించిన వారి సంరక్షణ విషయం కోసం ఒక్కొక్కరికి, ఒక బాలమిత్రా ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బాలమిత్రాలు ప్రతి బుధవారం చిన్నారుల ఇంటికి వెళ్లి పిల్లలఆరోగ్య పరిస్థితి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి పౌష్టికఆహారం తింటున్నారా లేదా ఎదుగుదల తదితర విషయాలని పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతినెల పిల్లలకు వైద్య పరీక్షలు చెయ్యడంతో పాటుగామూడు నెలలకి చిన్నారి ఆరోగ్య ప్రొఫైల్,న్యూట్రిషన్ స్థాయి పరిశీలించాలని అధికారుల ను ఆదేశించారు. తొలుత పోషణ అభియాన్ గోడప్రతిఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ కే విజయ కుమారి, అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ ఎన్. వసుంధర, డిఆర్డిఏ పిడి, ఎన్ వి వి ఎస్ మూర్తి, వైద్య అధికారి డాక్టర్ హరిచంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి చిత్ర లేఖనంలో రాజఒమ్మంగి విద్యార్థులకు స్వర్ణ పతకాలు



**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో రాజ వోమ్మంగి విద్యార్థులు స్వర్ణ వెండి పతకాలు సాధించగా మరి కొందరు మెరిట్ ప్రశంస పత్రాలు తీసుకున్నట్లు పాఠశాల హెచ్ఎం గోపాలకృష్ణ తెలిపారు. ఇటీవల విజయవాడ డ్రీమ్ ఆర్ట్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనంలో రాజవొమ్మంగి జిల్లా పరిషత్ విద్యార్థులు 4 బంగారు పతకాలు, 4 వెండి పతకాలు సాధించగా 24మంది విద్యార్థులు మెరిట్ ప్రశంసా పత్రాలు పొందారు. పాఠశాలలో హెచ్ఎండి వి గోపాల కృష్ణ, పిఎంసి చైర్మన్ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్ఎం ,చైర్మన్ ,మాట్లా డుతూ మన పాఠశాల విద్యార్దులు చిత్రలేఖన పోటీల్లో జాతీయ స్థాయిలో బంగారు, వెండి పతకాలు పొందడానికి డ్రాయింగ్ మాస్టర్ మిరియాల కొండబాబు విద్యార్దులకు చిత్రలేఖనంలో మంచి శిక్షణ ఇస్తున్నారని, రాజవోమ్మంగిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. చిత్రలేఖనంలో జిల్లా, రాష్ట్ర ,జాతీయ స్థాయిలో పేరు పొందిందని దీనికి కృషి చేసిన ఉపాధ్యాయులు కొండబాబును, విద్యార్దులను మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు,సర్పంచ్ గొల్లపూడి రమణి, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,పిఎంసి సభ్యులు అభినందించారు. అనంతరం డ్రాయింగ్ ఉపాధ్యాయులలు కొండ బాబునుదుస్సాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిఎంసి సభ్యులు పాల్గొన్నారు.